# "కొత్తల్లుడు"

శ్రీ మల్లవరపు రామలింగం

శంకరయ్యకు లక్ష్మిఒక్కతే కూతురైనందున చిన్నతనంలోనే పెళ్లిచేసేశాడు ప్రసాద్ కిచ్చి. పెళ్లిఅయి నెల దాటింది. అల్లుణ్ణి అణ్ణేనికి రావలసిందని, వియ్యంకుడికి జాబు రాశాడు. పెద్దకొడుకుని అల్లుణ్ణి పిలుచుక రావలసిందనిపంపాడు. వియ్యంకుడిదగ్గరనుండి తిరుగుజాబువచ్చింది. తనకొడుకును అల్లేనిని పంపిస్తున్నానని. శంకరయ్య స్టేషనులో తయారయ్యాడు — యిద్దరు బంట్రోతులు, గుమాస్తాలు, ఇంట్లో పాచిపనిచేసే వాజమ్మలు, స్నేహితులు పొరుగింటి వెంగళక్కలు, వీరందరిని బలవంతాన స్టేషనుకు తెచ్చాడు శంకరయ్య ఎందుకు?—కొత్తల్లుడు మరి? తగుమైనవిధంగా ఆహ్వానించాలి! అల్లుడి మీద ఎంతప్రేమ అని అందరూ వేనోళ్ల పొగడాలి. అది శంకర్యఆశయం.

రైలురాకను నిరీక్షిస్తూ శంకరయ్య తాలూకువారందరూ నిలబడివున్నారు చాల ఆదుర్దాగా. వారందరిచేతుల్లో పూలమాల లున్నాయి. మరుక్షణంలో రైలువచ్చి స్టేషనులో ఆగింది. అందులోంచి పదెనిమిదేండ్ల యువ్వనుడు ఒకచేత్తో బెడ్డింగు, మరోచేత్తో సూట్కేసు పట్టుకుని పెట్టెలోంచి దిగాడు. 'మామగారికి నమస్కారం అన్నాడు' శంకరయ్యనుచూసి. 'చిరంజీవై వర్ధిల్లునాయినా' అన్నాడు తన ముసలి చేతులలో అల్లుణ్ణి తపుడుతూ. "ఇంకా చూస్తారేం! తీసుకోకుండా సామాన్ను. తెలివితక్కువ పెద్దమ్మల్లారా!" అన్నట్టు శంకరయ్య బంట్రోతుల వైపు వురిమిచూచాడు. అదేతడవుగా బంట్రోతులు వెళ్లి 'అల్లుడిచేతిలోని సామానందుకొని 'దండాలు బాబయ్యా అన్నారు.' కన్ను రెప్పపాటులో ప్రసాద్ పూలదండలతో నిండిపొయ్యాడు. ప్రసాద్‌కు ఖంగారెత్తిపోయింది 'యిదేవిట్రాబాబూ' అని అందరూ చుట్టు ముగారు. మోటారు అల్లుడికోసం నిరీక్షిస్తోంది. ప్రసాద్‌ను కార్లో కూచోబెట్టారు. బాండు మేళాలు ఏకకాలంలో ధ్వనిచ్చాయి. కారు ముందు నడుస్తూన్న మామగారు ఓమారు అల్లుడివైపు చూచాడు చిరునవ్వుతో. ప్రసాద్‌కు అరికాలు మంటలెత్తాయి. కారులోంచి వురికేస్తా మనుకున్నాడు—కాని మామకు కోపంవస్తే ? అనే ప్రశ్న అతనిలో ఉద్భవించింది.—వెంటనే తన సీటులో కూలబడిపొయ్యాడు. "అయ్యా! యేమిటీ హడావిడి." అని డ్రైవరు నడిగాడు.

'మీకీ కొత్తల్లుడు కాదూసార్! హందుకూ ఇదంతా' అన్నాడు డ్రైవర్. ప్రసాద్ ఒక్క నిట్టూర్పువిడిచాడు.

కారు ముందుకు సాగేకొద్దీ, మామగారి గృహం దగ్గిరై పోతోంది. వాద్య కరతాళ ధ్వనులకు ఇళ్లల్లో ఆడువారు బయటొచ్చి నిలబడ్డారు. చూచావుటేవ్! మామగారంటే అలావుండాలి. ఎంత ప్రేమ అల్లుడిమీద' అని ఒకావిడ. 'అవునమ్మా. నేనెక్కడా

చూళ్లేదు ఇలాంటి మామగారిని! 'ఎంత గొప్పగా చేస్తున్నారే'—అని మరో ఆవిడ, 'వారికేం. ముందు లక్ష్మీపుట్టి వారు పుట్టారు. వారు చెయ్యకపోతే ఇంకెవరు చేస్తారీవిధంగా" అని వేరొకావిడ.

'అయ్యో! నా పెళ్లినాటికి మా నానగారే వుంటే; ఎంచక్కగా ఉండేదమ్మా—నిర్భాగ్యురాలను' అని మరో ఆవిడ చెరగు కంటినీటిని తుడుచుకుంది.

అయినా యిదేవిటయ్యా! లోకంలో మామలున్నారు అల్లుళ్లున్నారు కాని, ముష్టి అల్లేనికింత హడావిడా' అని వేరొకావిడ బుగ్గ నొక్కుంది.

ఎల్లాగైతేం! కారు ఇంటి ముంగలకు చేరింది. అల్లుణ్ణి ఇంట్లో ప్రవేశపెట్టారు.

లక్ష్మీభర్త నెమర్కొనాలిగా మరి! అందుచేత అమ్మలక్కలంతాచేరి లక్ష్మికి ముస్తాబిచ్చారు. ప్రసాద్‌కు లక్ష్మి అప్సరసలా కనపడింది.

ప్రసాద్‌కు మెడ వుపరిభాగంలో గది ప్రత్యేకంగాయిచ్చారు. మామగారు ఓ జమానునుకూడ అల్లుడికి అధీనంలో వుంచారు.

పొద్దున్న ఏడుగంటలైంది. ప్రసాద్ ఈజీఛైర్లో కూచొని పేపరు తిరగేస్తున్నాడు. "కాఫీ పుచ్చుకోండ"ని ఎవరో అన్నారు. ఇంకెవ్వరు బావమరిది. ప్రసాద్‌కు కాఫీ నిషేధం. ఎందుచేతంటే, దాని మంచిచెడ్డలు తెలిసినవాడు కనుక విధిలేక తీసుకోవలసొచ్చింది. తీసుకున్నాడు. అంతతో తప్పితేగా! తప్పిపోవాలని వేయిదేవుళ్లకు మొక్కున్నాడు. లాభం లేకపోయింది. మరో అరగంటలో రెండోమారు ప్రత్యక్షం కాఫీ. "ఈ కొంచెం కాఫీ పుచ్చుకోమన్నారు. మా నాన్నారు" అంటూ మళ్లీ వెనుకటి బావమరిదే.

"నాకింతవసరంలేదు. నీవే లాగేసేయి అన్నాడు ప్రసాద్ మెల్లిగా కుఱ్ఱ వెధవ వెళ్లిపొయ్యాడు బిక్క మొహంపెట్టుకొని. 'అమ్మయ్యా! పీడవదిలిందిరా' అనుకున్నాడు ప్రసాద్.

"ఏమండీ! ఈ కొంచెం కాఫీ పుచ్చుకోండి. లేకపోతే సోషపోతారు" అంటూ చినమామగారు ప్రవేశించారు. ప్రసాద్ గుండె ఝుల్లుమంది. ఏంచేస్తాడు! చినమామగారు మరి —విధిలేక తీసుకున్నాడు. ఇలా ఆ రోజులోపల. ఓ ఇరవైసార్లు కాఫీ తీసుకోమంటాడు పాపం తన సిస్టంఅంతా పాడైపోయిందని చింతించాడు. ఈ పీడ ఎప్పుడువొదుల్తుందా, ఎప్పుడు కొంపలో పడదామా అని, వాపొయ్యాడు.

సాయంత్రం మామగారు బజారు తీసికెళ్లారు అల్లుణ్ణి వానిక్కావలసిన కోట్లు, సూట్లు, బూట్లు అన్నీ ఓవంద రూపాయలకు జాబితా ఇచ్చారు.

ఇంట్లోచూస్తే, కొత్తల్లుడు వచ్చాడని, అత్తగారు ఓ ఇరవైరకాల పిండివంటలు

చేయించింది. ఉన్న నాలుగు రోజులూ వాటిని తినలేక బాధ పడ్డాడు పాపం ప్రసాద్ కాని తనఅవస్థ రియలైజు చేసేవారేరీ! "ఇంకా తినలేదే! ఇంకా తినలేదే! బాగా తినేవాడుకాదే!—"అని అనేవాళ్ళుతప్ప.

అయిదవరోజు ప్రొద్దున మళ్లీ యథా ప్రకారంగా ఫలహారాలు తయారయ్యాయి. "నాకు జ్వరంగా వుంది మామగారూ!" అన్నాడు ప్రసాద్—నిజంగా జ్వరంవచ్చింది అదుపుమీద అదుపుపడేటప్పటికి. కొత్తల్లుడి విషయంలో ఏదైనా హడావిడే! మామగారికి మరుక్షణంలో డాక్టర్లుచుట్టూ మూగారు. నలుగురూ అల్లుణ్ణి దీర్ఘంగా పరీక్షించారు. రకరకాల ప్రిస్క్రిప్షంలిచ్చారు. ఒకరికితోచింది ఇంకోరికి తోచకుండా. ఎల్లాగో ప్రసాద్‌కు జ్వరం నయమైంది. మామగారు అల్లుణ్ణి అంపకాలు చేసారు. బతికి బయట పడ్డాంరా దేవుడా అనిపించింది ప్రసాద్‌కు. మళ్లా ముందుఏడు ఈరోజుల్లో అల్లుడికి ఆహ్వానం వచ్చింది. ఈమారు ప్రసాదే మామకు స్వయంగా ఇలా వ్రాశాడు. అల్లుణ్ణి సత్కరించే మీ పద్ధతులూ మీ వ్యవహారాలు నాకేం నచ్చలేదు. పోయినేడు అయిదు రోజులూ అయిదుయుగాలుగా గడిపా. ప్రపంచంలో మామలందరూ ఒడలుమరచి ఇలాంటి పిచ్చి ప్రేమను చూపిస్తే, అల్లుళ్ళనే వాళ్లు, యీ విశాల ప్రపంచంలో ఉంటారా అని నాకు సందేహం తోస్తోంది. ఎలా అయినాసరే, యీసారి మీయింటికి రావటానికి వీల్లేదు' అని. ఆ జాబును చదువుకుని, మామగారు నిర్ఘాంతపొయ్యారు.

# మారు పేర్లు

శ్రీ కె. వి. ఉమామహేశ్వర్రావు

బారసాలనాడు తల్లిదండ్రులు, తమ పిల్లలకి వ్రాసి కొన్న నామకరణం తుడిచిపారేసి, క్రొత్తపేర్లు సృష్టించడమే మారుపేర్లు. వీటినే ఇంగ్లీషులో 'నిక్ నేమ్సు' అంటారు.

## వింత వ్యక్తులు—వారి మారుపేర్లు

ఓనాడు, ఓస్కూల్లో మేష్టర్లంతా 'టీ' పార్టీ చేసుకుంటారు. ఆసందర్భంలో తెలుగు మాష్టరు పకోడీలు తింటున్నారు. కర్మవశాత్తు ఓపకోడి అతని జేబుని 'విజిట్' చేసింది. ఆయనది గమనించలేనే లేదు.

మర్నాడు క్లాసులో పాఠం చెబుతున్నారు. జేబులో ఊరిన పకోడి, ముక్కుని ఆహ్వానించింది. పాపం మాష్టర్‌గారికి పకోడితినాలని బుద్ధిపుట్టి, పుస్తకం అడ్డుగా పెట్టుకొని గుటుక్కున మింగేసేరు పకోడీ, అదో గుంట వెధవ చూచేడు. 'పాసు పకోడీ' అన్నాడు. క్లాసంతా ఒకటే గోల. బెంచీలుకూడ వాళ్లతో గంతులేసేయి. మాష్టరుగారు మరక్కడగు పడితే వొట్టు!

ఆ మేష్టరుగారికే ఓ ఉంపుడుకత్తె ఉందని ఊర్లో వదంతి. ఆమె అచ్చు 'నాడియా'లా ఉంటుంది. ఓనాడు కొళాయికొచ్చింది ఆమె! "మేష్టర్ నిజంగా 'వాలీబాలు'తో ఆడుతున్నాడ్రా!" అని ఒకడన్నాడు. ప్రక్కనుంచే వెళ్తూన్న ఆ మేష్టరుగారి చెవులో పడిందీమాట. ఇహనే ఉంది? 'హంటర్ వాలీ' అన్నా